# 207. (414)

"దేవుడు మీకు తోడుగా నున్నాడను సంగతి మాకు వినబడినది" జెకర్యా 8:23

పల్లవి: దేవుడు మీకు ఎల్లప్పుడు తోడుగ నున్నాడు..... (3సార్లు))

1. ఏదేనులో ఆదాముతో నుండెన్ హనోకు తోడనేగెను దీర్ఘ దర్శకులతో నుండెన్
   ధన్యులు దేవుని గలవారు - తోడుగ నున్నాడు ॥దేవుడు॥
2. దైవాజ్ఞను శిరసావహించి దివ్యముగ నాబ్రాహాము కన్న కొమరుని ఖండించుటకు
   ఖడ్గమునెత్తిన యపుడు- తోడుగ నున్నాడు ॥దేవుడు॥
3. యోసేపు ద్వేషించబడినపుడు గోతిలో త్రోయబడినపుడు శోధనలో చెఱసాలయందు
   సింహాసనమెక్కినయపుడు - తోడుగనున్నాడు ॥దేవుడు॥
4. ఎఱ్ఱసముద్ర తీరమునందు ఫరోతరిమిన దినమందు యోర్దాను దాటిన దినమందు
   యెరికో కూలిన దినమందు తోడుగనున్నాడు ॥దేవుడు॥
5. దావీదు సింహము నెదిరించి - ధైర్యాన చీల్చినయపుడు గొల్యాతును హతమార్చినయపుడు
   సౌలుచే తరుమబడినపుడు - తోడుగనున్నాడు ॥దేవుడు॥
6. సింహపు బోనులో దానియేలు - షద్రకు మేషా కబెద్నగో అగ్ని గుండములో వేయబడెన్
   నల్గురిగా కనబడినపుడు తోడుగనున్నాడు ॥దేవుడు॥
7. పౌలు బంధించబడినపుడు పేతురు చెరలోనున్నపుడు అపోస్తలులు విశ్వాసులు
   హింసించబడినయపుడు - తోడుగనున్నాడు ॥దేవుడు॥